# కాంగ్రెస్ వస్తే మూడు గంటల కరెంటే..

- ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలి
- ఓటర్లను కోరిన బీఆర్ఎస్ శ్రేణులు
- ఎమ్మెల్యే పెద్ది గెలుపు కోసం కొనసాగిన ఇంటింటా ప్రచారం



నర్సంపేట రూరల్: ముగ్దుంపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సంపేట, నవంబర్ 4: నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. శనివారం నర్సంపేట 22వ వార్డులో ప్రచారం చేసిన పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ మాట్లాడారు. వ్యవసాయానికి మూడు గంటల ఉచిత కరెంట్ చాలని రేవంత్‌రెడ్డి అంటున్నారని, సీఎం కేసీఆర్ రైతులకు ఉచితంగా 24గంటల కరెంటు ఇస్తున్నారని, ఏది కావాలో ప్రజలు ఆలోచించుకుని ఓట్లు వేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంటే వస్తుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే పెద్దిని ఆశీర్వదించి మళ్లీ గెలిపించాలని కోరారు. కౌన్సిలర్లు రాయిడి కీర్తిరెడ్డి, బానాల ఇందిర, పాషా, నాగిశెట్టి పద్మ, క్లస్టర్ ఇన్‌చార్జిలు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షుడు రాయిడి దుశ్యంత్‌రెడ్డి, రాయరాకుల సారంగపాణి, నాగిశెట్టి ప్రసాద్, బానాల రాంబాబు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో..

నర్సంపేట రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారంలో భాగంగా శనివారం ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలిపించాలని కోరారు. గురిజాలలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జిలు మోటూరి రవి, అల్లి రవి, కట్ల సుదర్శన్‌రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం, అన్న రాజమల్లు, రాజ్‌కుమార్, రవి, రమేశ్, కుమారస్వామి, ముగ్ధుంపురంలో సర్పంచ్ పెండ్యాల జ్యోతి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పెండ్యాల సదానందం, మల్లేశం, పెండ్యాల ప్రభాకర్, చాపర్తి భిక్షపతి, రమేశ్, ఇప్పల్‌తండాలో సర్పంచ్ బానోత్ సుజాత ప్రచారం నిర్వహించారు. బానోత్ శంకర్‌నాయక్, ఈర్య, తిరుపతి, రాంధన్, సుమన్, రవి, చందు, కిషన్ ఉన్నారు.

## బాలుతండాలో..

ఖానాపురం: ఎమ్మెల్యే పెద్ది గెలుపు కోరుతూ మండలంలోని బాలుతండాలో శనివారం స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్కే మస్తాన్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాలుతండాను గ్రామపంచాయతీ కాకుండా కొందరు అడ్డుకున్నారని, ఎమ్మెల్యే పెద్ది కృషితో త్వరలోనే జీపీగా ఏర్పాటు కానుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పెద్ది ప్రతి తండాకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించారని తెలిపారు. ఎర్రనాగుల మంగ్యా, భూక్యా రవి, బానోత్ వీరన్న, బోడ వెంకన్న, తేజావత్ బాలు, రవి, కిషన్, వెంకన్న, హరి, అనిల్, కిషన్, దేవేందర్, బిచ్చా, హేమ్లా, ప్రవీణ్, రాకేశ్, సాగర్, నంద, భద్రు, రాము, లచ్చు, రాందాస్, శ్రీను పాల్గొన్నారు.

## బోజెర్వు, కోనాపురం గ్రామాల్లో..

చెన్నారావుపేట: మండలంలోని బోజెర్వు, కోనాపురం గ్రామాల్లో శనివారం స్థానిక నాయకులు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డినని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు దొంగల రాజ్‌కుమార్, ఎంపీటీసీ గుండాల మహేందర్, బానాపురం రాజు, రాజీరు, అనుముల రవి, నర్సయ్య, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## నెక్కొండ, అలంకానిపేటలో..

నెక్కొండ: నెక్కొండలో శనివారం సొసైటీ చైర్మన్ మారం రాము ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే పెద్దిని గెలిపించాలని నాయకులు కోరారు. మండల అధికార ప్రతినిధి కొమ్ము రమేశ్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు కొనిజేటి భిక్షపతి, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, కారింగుల సురేశ్ పాల్గొన్నారు. అలంకానిపేటలో సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగింది. ఎంపీటీసీ కర్పూరపు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటుక సోమయ్య, ఉప సర్పంచ్ గుంటుక నర్సయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చీకటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



నర్సంపేట: 12వ వార్డులో క్లస్టర్ ఇన్‌చార్జి విద్యాసాగర్‌రెడ్డి, కౌన్సిలర్ పాషా ప్రచారం



నర్సంపేట: 9వ వార్డులో కౌన్సిలర్ కీర్తి దుశ్యంత్‌రెడ్డి



నెక్కొండలో సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ నాయకులు



ఖానాపురం: బాలుతండాలో..



నర్సంపేట: 22వ వార్డులో..



నర్సంపేట రూరల్: ఇప్పల్‌తండాలో..



చెన్నారావుపేట: బోజెర్వులో..



నెక్కొండ: అలంకానిపేటలో..

# ఓటుతో ప్రజాస్వామ్యం బలోపేతం

- సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ
- గుంటూరుపల్లిలో లైబ్రరీ ప్రారంభోత్సవం



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మీనారాయణ

నర్సంపేట రూరల్, నవంబర్ 4: ఓటు హక్కు వినియోగంతో ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ అన్నారు. సాధారణ ఎన్నికల్లో ఓటుహక్కు ఆవశ్యకత, ఎన్నికల్లో జరిగే అక్రమాలపై ఓటర్లను చైతన్యపరుస్తూ కన్జ్యూమర్స్ కౌన్సిల్ రూపొందించిన కరపత్రాలను ఆ కౌన్సిల్, జేడీ ఫౌండేషన్, హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి శనివారం మండలంలోని గుంటూర్‌పల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ అత్యంత కీలకమైనదని తెలిపారు. సాధారణ ఎన్నికలకు ముందు వినియోగదారుల మండలి ఇలాంటి చైతన్య కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కన్జ్యూమర్ కౌన్సిల్ స్టేట్ వైస్ చైర్మన్ బూరుగుపల్లి శ్రావణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఈగ సత్యనారాయణ, మోతె ఇంద్రసేనారెడ్డి, పెండెం భాస్కర్, యాదగిరి, వెంకటేశ్వర్లు, హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేములపల్లి రాజు, తూటి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ చెవ్వ రాజేంద్రప్రసాద్, ననుమాస కర్ణాకర్, గోనుగుంట్ల రవీందర్, కర్నాటి రాంగోపాల్, గుర్రం నరేందర్, గుర్రం మహేందర్, పోతు అశోక్, నూనె సతీష్, గోపు భూపాల్, చారి, అల్లాడి భాస్కర్ ఉన్నారు.

## కాళోజీ పుస్తకాలయం ప్రారంభం

గుంటూర్‌పల్లిలో జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయం (కాళోజీ పుస్తకాలయం)ను శనివారం సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్లకు సాధ్యమైనంత దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు పుస్తకపఠనాన్ని అలవర్చుకోవాలని, విజ్ఞానంతో కూడిన అభివృద్ధి జరుగాలని చెప్పారు. కాళోజీ పుస్తకాలయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ కర్నాటి పార్వతమ్మ ఉన్నారు.

# ఆసరా పింఛన్ దుర్వినియోగంపై విచారణ

నెక్కొండ, నవంబర్ 4: మండలంలోని పత్తిపాకలో ఆసరా లబ్ధిదారుకు పింఛన్ డబ్బులు ఇవ్వకుండా కాజేసిన వైనంపై శనివారం డీఆర్‌డీఏ ఏపీవో పరమాత్మ, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. చాగంటి యాకలక్ష్మికి ఆరు నెలల ఆసరా పింఛన్ డబ్బులను ఉద్యోగులు ఇవ్వలేదని తేలింది. పంచాయతీ కార్యదర్శి రాకేశ్ ఫిర్యాదు చేయగా అధికారులు విచారణ చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి, బ్రాంచి పోస్టుమాస్టర్, లబ్ధిదారు వాంగ్మూలాలను అధికారులు నమోదు చేసుకున్నారు. ఉన్నతాధికారులకు నివేదించి బాధ్యులపై చర్యలు తీసుకోనున్నట్లు విచారణాధికారి పరమాత్మ తెలిపారు.

# కాంగ్రెస్ ఎన్నికల సామగ్రి సీజ్

నర్సంపేట రూరల్, నవంబర్ 4: నర్సంపేట–వరంగల్ ప్రధాన రహదారిపై మండలంలోని మహేశ్వరం శివారు చెక్‌పోస్టు వద్ద కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సామగ్రిని శనివారం పోలీసులు సీజ్ చేశారు. తనిఖీల్లో భాగంగా భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్యకు చెందిన కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు, కండువాలు తరలి స్తుండగా ఎలాంటి రశీదులు లేకపోవడంతో నర్సంపేట ఏసీపీ పుప్పాల తిరుమల్, నర్సంపేట టౌన్ సీఐ సుంకరి రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సీజ్ చేశారు. ఎస్సైలు శీలం రవి, రాంచరణ్ ఉన్నారు.

# బీఆర్ఎస్‌తోనే ముదిరాజుల అభ్యున్నతి

చెన్నారావుపేట, నవంబర్ 4: రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతోనే ముదిరాజుల అభ్యున్నతి సాధ్యమని నర్సంపేట మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి అన్నారు. శనివారం మండలంలోని ఎల్లాయగూడెంలో ముదిరాజ్ కులస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీతోనే ముదిరాజ్‌లు అభివృద్ధి సాధిస్తారని, ఆ నమ్మకంతోనే కాసాని జ్ఞానేశ్వర్ పార్టీలో చేరారని తెలిపారు. ఎమ్మెల్యే పెద్ది గెలుపునకు కృషి చేయాలని కోరారు. డ్యాగల శ్రీనివాస్, హంస విజయ రామరాజు, ఐలుమల్లు, రామలింగం, స్వామి, రమేశ్, వెంకన్న పాల్గొన్నారు.



ముదిరాజ్ కులస్తుల సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి

# బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకుడి చేరిక

చెన్నారావుపేట, నవంబర్ 4: కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెల్ది రఘు శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు మండల రైతు బంధు కన్వీనర్ బుర్రి తిరుపతి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కర అశోక్, ఎంపీటీసీ గుండాల మహేందర్, రాజేందర్, సీనియర్ నాయకులు సారంగం, నర్సయ్య పాల్గొన్నారు.



రఘుకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బుర్రి తిరుపతి